కమ్యూనిస్టుల పోరుపడలేక చైనా ప్రెసిడెంట్ చాంగ్‌కై షేక్ తనపదవికి రాజీనామా ఇచ్చాడని ధృవపడని వార్తలు ప్రకటించాయి- ఇంకా హనుమంతుడికి ఉపాయం తట్టలేదు!

పన్నెండు వారాల తీవ్ర వాదోపవాదాల అనంతరం ప్రపంచశాంతికి కావలసినంత చిచ్చురగిల్చి అనంతరం—భద్రతా సమితి శాంతి భద్రతలతో ముగిసింది—అయినా హనుమంతుడికి ఆంధ్ర రాష్ట్ర సముపార్జనానిమిత్తం మార్గాంతరంవ్యక్తం కాదు.

కాని మానకుండా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు- ఉపాయాన్ని శోధిస్తున్నాడు హనుమంతుడు.

ఆంధ్రుడైన హనుమంతుడికి అంత త్వరగా స్ఫురించదు ఉపాయం- స్ఫురించిందా యింక దానికి తిరుగులేదు- తనబలం తనకు తెలీని హనుమంతుడు ఏ ఉపాయంవల్ల ఏ మపాయముందోనని వెనకాముందూ తటపటాయిస్తున్నాడు.

సముద్ర లంఘనానికి కావలసిన జనసత్వాలున్నాయనీ బాధల విముక్తికి సరిపోయిన మేధస్సంపద వుందనీ ఎవరేనా తెలియచెబితేకాని తెలియదు ఆంధ్రుడైన హనుమంతుడికి_

అందుకోసమే ఆ అనుకూలమైన సంహా కోసమే ఎదురుచూస్తున్నాడు హనుమంతుడు! జనసందోహంలో కోలహలం చెలరేగుతోంది- మార్గాంతరం కోసం త్వరపడుతున్నారు ప్రజలు! ప్రజలఓరిమి సన్నగిల్లుతోంది_ అయినా తాపీగా యోచిస్తున్నాడు హనుమంతుడు.

యోచించి యోచించి ఉత్తమ పురుషైక వచనంలో సంబోధనా ప్రధమావిభక్తిలో తన్ను తనే హెచ్చరించుకున్నాడు హనుమంతుడు.

"ఓఆంధ్రుడా!—తస్మాత్ జాగ్రత జాగ్రతా'' అని హనుమంతుడికీ జడ భరతుడికీ ఉన్న దగ్గరి చుట్టరికం గురించి తెలుసుకోడానికి ప్రయత్నించడం అప్రస్తుతం-

హెచ్చరించుకున్న హనుమంతుడు కట్టువిడిన తెలుగుతల్లిని శోభాయమానమైన విశాలాంధ్రని, స్వప్నంలో సందర్శించు తున్నాడు-

# ★ గాఢ స్నేహం ★

● ఘట్టి కృష్ణమూర్తి

వాళ్ళిద్దరికీ సంబంధం యేమిటో అంతవరకూ నాకు తెలీదు. ఒక రోజున బజారులో నుంచుని ఇద్దరూ మాట్లాడుకుంటూ వుండడంమాత్రమే యెరుగుదును. అయినా వాళ్ళ ఆంతర్యం నాకు తెలియదనే చెప్పాలి.

అందులో ఒకడు నాకు స్నేహితుడు-

ఒక సాయంత్రం యిద్దరం కలసి రోడ్డు వెంట నడుస్తుంటే అతడు వచ్చి నాతో వున్న వీడికి 'నమస్తే' అన్నాడు. సంప్రదాయం ప్రకారం వీడూ అన్నాడు- తరువాత నన్ను పరిచయం కూడా చేశాడు అతడు సిగరెట్ పాకెట్ తెరచి చేతి కిచ్చాడు ముగ్గురం ముట్టిచాం.

గాలిలోకి పొగలు వూదుతూ సరదాగా నడిచి పోతుంటే చూసినవాళ్ళ మేము ముగ్గురమూ ఒకే తరగతికి చెందిన ఆంతరంగిక స్నేహితులని అనుకున్నారేమో.... నాకు ఏం తెలుస్తుంది? ...

ఒక సందు దగ్గిరకు రాగానే కొత్తగా వచ్చిన అతడు నన్ను గురించి యేదో మదనపడుతున్న వాడిలా వీడివంక చూశాడు ప్రశ్నార్థకంగా. వార్లభావం అంత తొందరగా ఊహించుకోలేక పోయినా. అప్పటికే ఏడు గంటలయినందువల్ల రేడియో దగ్గిరవార్తలు విని యింటికి వెడతానని నేను తప్పుకొన్నాను. వాళ్లిద్దరూ సందు మలుపు తిరిగి వెళ్లిపోయారు.

రాత్రి తొమ్మిదిన్నర గంటలకి వానవీ నేనూ భోజనంచేసి రెండో ఆట సినిమాకి బయల్దేరి వెడుతున్నాం. వాళ్లిద్దరూ చెరొక స్త్రీని వెంటబెట్టుకుని మా ముందు నడిచి పోతూ వుండడం దీపాల ముందర స్పష్టంగా గమనించాము.

వాళ్ల వెంటవున్న ఇద్దరు పడుచులూ ఆ సందులోనే వుంటున్న వాళ్ళనీ, కులవృత్తిని ఆధారం చేసుకు జీవించే వేశ్యాంగనలనీ వానవికీ నాకూ కూడా తెలును మీదు మిక్కిలి వాళ్లిద్దరూ అక్కాచెల్లెళ్లుకూడాను. ఇక వీళ్ళ ఆంతర్యం యెంత గాఢమైనదో తెలుసుకోడానికి మాకు అట్టేసేపు పట్టలేదు.

కబురుపెట్టేడు వాళ్ల ఆ గాంధీటోపీని ఖద్దరు బట్టల్ని చూసి "చిత్తం" "చిత్తం" అంటూ తుకారాముకివున్న మాగాణీలో అరఎకరము ఐప్తు చేసి ఋణదాయపరంచేసేరు. ఈ అరఎకరమూ వొర్తి వడ్డీకిందే జమకట్టబడ్డాది. తుకారాము ఎంత మొఱ్రపెట్టుకున్నా వినేవాడే లేకపోయాడు.

పంట చెడిపోడాన్ని అప్పుడు తుకారాం శిస్తు కూడా చెల్లించలేపోయాడు శిస్తుకి భుక్తికి ఆ మిగిల్న ఎకరం పూరికో వుంటున్న మరొక షాహుకారికి తాకట్టుపెట్టక తప్పిందికాదు. ఏభై ఎకరాల సుక్షేత్రమైన మాగాణీ మూడు మావిడి తోటలు రెండు నరుగుదుతోటలువున్న ఆ షాహుకారుకే యీ ఎకరంకూడా దక్కింది.

మరో అన్నెల్లలో తుకారాముకి నాలుగో అడుపిల్ల పుట్టింది. తుకారాము యింటి పౌరోహిత్యుడు ఆడపిల్లలు పుట్టడం దరిద్రహేతు వనే వాడు. తుకారాము ఈమాటలు నమ్మకపోయినా ఏదో ఒహ కష్టంనచ్చి పడుతూవుండేది. అప్పుడే దేశవిభజన నుంచికలిగిన మత కలహాలవల్ల ధరవరలు ఒక్కొక్క మెట్టు పైకెక్కుతూవచ్చాడు. జీవితానికి కావసిన బియ్యం పప్పు పంచదార ధరలు మరీ ఎక్కువయి తారాపథాన్ని అందుకున్నాయి. కావల్సిన సరుకులో మూడొంతులు ముప్పాతిక చీకటి బజారులలోనే కొనుక్కోవలసి వచ్చేది తుకారాముకి పండిన ఆనాలుగు బార్లీ గింజలు బజారుకి తీసుకువెళ్తే అమ్మబోతే అడివి కొనబోతే కొరివి అన్నట్టుఅయింది కాంగ్రెసు మంత్రులు పంటలు హెచ్చుగా పండించమని కర్షకులని హెచ్చరించడం తుకారాము విన్నాడు. కాని తనకివున్నదల్లా ఎకరం భూమి కావడాన్ని ఏంచెయ్యలేకపోయాడు. లేకపోతే తనూఎక్కువ పంటలు పండించి దిగుమతులు తగ్గించి డాలర్ల కరువు లేకుండా చెయ్యడానికి తోడ్పడేవాడె. దానికి తోడు శంకరం యింట్లో వాటాయిమ్మని దావాతెచ్చేడు.

అయితే యిన్నిటికీ ఒకమార్గం వుంది. ఆ ఎకరము పొలంలోహూ కూరగాయలు పండిస్తే తనుతినగా నాలుగు డబ్బులు మిగుల్ను. కాని అలా చెయ్యడానికి పరువు ప్రతిష్టలు అడ్డొచ్చాయి. తోటివాళ్లు కులంలో వెలివేస్తారని భయపడ్డాడుకూడాను.

గోరుచు[redacted]మీద రోకటిపోటు అన్నట్టు తుకారాము ఎద్దులజతలో మోతీ చచ్చిపోయింది. జవ్వారు ఒక్కటే మిగిలింది. జవ్వారుకి జత కోసం మరో ద్దు కొనడానికి తుకారాముకి సాధ్య పడలేదు. తుకారాము, జవ్వారు ఒకరిమొహం ఒకరు చూసుకుంటూవుండడమే మిగిలింది. దాంతో అగష్టాలు ఆగలేదు తాకటు ఋణంమీద వడ్డీ పెరిగిపోతూవుంది. యింట్లో పద్దపిల్ల సుమానుకి టైఫాయిడ్ జ్వరం వచ్చింది. పళ్ళకి పులిటిరోజులు వచ్చాయి.

ప్రభుత్వోద్యోగుల జీతాలు అవన్ని ఎలా పెక్కు వవుతూ వచ్చిందో అలానే ధరలు ప్రజల అగచాటు ఎక్కువఅవుతూ వచ్చాయి.

తుకారాము కొడుకు కర్షకసంఘం మహాసభకి వెళ్లేడని అతడ్ని జైలులోపెట్టేరు.

ఎకరము భూమి తాకట్టెట్టిన షాహుకారు బాకిచెల్లించమని లేకపోతే తాకటువాకటు అవుతుం దని నోటీసు పంపేడు. ఈ షాహుకారుకూడా పచ్చి కాంగ్రెసువాడే. ఆ మాట తుకారాముకి తెల్సి అంచేతనే ఆ ఎకరం క్రియందాసేసి చేతులు కడుక్కున్నాడు.

తను యిన్నాళ్ళ ఆజమాయిషీ చేస్తున్న కొల్పరితోటకామందు దగ్గరకి తుకారాము వెళ్ళక తప్పిందికాదు. ఆ కామందు చాలామంచివాడని ఆ చుట్టుపట్ల అనుకుంటారు. తుకారాము వెళ్ళగానే కామందు "వరము" ప్రసాదించాడు. తుకారాము నెలకి ముప్పైరూపాయిల జీతంమీదపాలి కాపుగా కుదిరేడు- అమాట వినగానే సాటి కులస్థులకి రోషంవచ్చింది- అత్యంతవసర సమావేశం ఒకటిచేసి తుకారాముని కులంలోంచి బహిష్కరించారు -

తుకారాము నౌఖరీలో ప్రవేశించిన మర్నాడు ఆ కామందు ఎలాంటివాడో తెల్సుకోగల్గేడు- మిల్లు కూలీల్ని సాలిపురుగు ఈగల్ని తినేసేటటుల తినేస్తాడని వాళ్ళ రక్తాని జ్యూరుకు తాగుతాడని కాని ఇప్పుడేంచెయ్యగలడు-

తుకారాము భార్య ఈమాటు కొడుకుని కన్నాది- ఇది సుభసూచకంకావాలి-